14 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 78 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఏమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 13:**



జిల్లాలో రానున్న 2..3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిచే అవకాశం ఉన్నందున ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు ప్రజలు మృత్యకారులు చేపల వేటకు వెళ్లరాదని... అత్యవసరం తప్ప ఎవరు బయటకు రాకూడదని అన్నారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ అందుబాటులో ఉండాలని ఎక్కడ ఏ సమస్య వచ్చినా కార్యకర్తలు ముందుండాలని వారు సూచించారు



# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**న్యూఢిల్లీ,ఆగస్ట్13( వెలుతురు):**

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని..

## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి



- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...
- వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం....
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన

## గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

- పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలి

- ఆయా కంపెనీలపై పీసీబీ అధికారులు తరచూ నిఘా ఉంచాలి
- ప్రజల ఆరోగ్యంపై ఉదాశీనత వద్దు పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్‌లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్



## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

- రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు
- భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో


# ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

- నిబంధనల సరళ తరం చేసిన కేంద్రం
- అక్రమ వలసదారుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి
- వీసా విధానం సులభతరం, అక్రమ వలసదారుల నియంత్రణపై సమీక్ష

**విదేశీ విభాగం ఉన్నతాధికారులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశం**

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**

ఇప్పటి వరకు వీసా జారీ చేయడానికి కొన్ని వారాల సమయం పట్టేది. అన్ని పత్రాలు సమర్పిస్తే ఇకపై ఒక్క రోజులోనే వీసాను పొందే అవకాశాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులు బాటు తీసుకొచ్చింది. అట్లాగే అక్రమ వలసదారులు, గడువు మించి ఉండే విదేశీయులపై



పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్ (DPM), ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ (FIP) అనే రెండు కొత్త పోర్టల్స్ ను ప్రారంభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం రోజున న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో విదేశీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసాల విధానాల సరళతరం, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టుల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయా అంశాల్లో పురోగతిని అధికారులకు కేంద్ర

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని





## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**విజయవాడ,ఆగస్ట్13( వెలుతురు):**

తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల

## మంగళగిరిలో ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్





# గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీ

- విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు
- రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం
- వినియోగదారులపై టారిఫ్ భారం లేకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు
- విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి వెలుతురు ఆగస్టు 13:**

గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్ కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు



తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కే.విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం
- పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా
- వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ
- ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు
- చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు
- రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా
- మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు

**అమరావతి,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ):**

ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్స్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని ప్రూట్టీని చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని... కార్యాలయాలు పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

### జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ నిర్వహణ శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితి గురించి ఆరా తీశారు. భారీ వర్షాలు కురుస్తున్న హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనానికి ముఖ్యంగా రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

### ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

మంత్రికి వివరించారు. వీసా విధానాన్ని సులభతరం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో వీసా పొందేందుకు 26 సబ్ కేటగిరీలుండగా వాటిని 22కి కుదించామని, అట్లాగే గతంలో 104 సబ్ కేటగిరీలుంటే 69కి తగ్గించినట్లు వెల్లడించారు. 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ వీసాల వాటా (e-Visas) వాటా 65.15 శాతం. వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుండి ఒక రోజులోపు తగ్గినట్లు తెలిపారు. ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు(%ఇఛ%)ల ఆధునీకరణలో భాగంగా ఆటోమేటెడ్ ట్రావెల్ డాక్యుమెంట్ స్కానింగ్, బయోమెట్రిక్ నమోదు సదుపాయాలను కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2014 నాటికి దేశంలో 82 ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టులుండగా, ప్రస్తుతం 114కి (వీటిలో 37 ఎయిర్, 37 రోడ్డు, 34 సముద్ర, 6 రైల్వే) పెంచినట్లు వివరించారు. అట్లాగే ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్‌లలో ఫాస్ట్-ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం (%ఖీ×-ూ%) అమలు చేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు ప్రీ-వెరిఫైడ్ ప్రయాణికులు ఈ విమానాశ్రయాల్లో కేవలం ఒకే ఒక్క నిమిషంలోనే ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చని వివరించారు. త్వరలో ఈ సౌకర్యాన్ని కోజికోడ్, లక్నో, తిరువనంతపురం, అమృత్సర్, తిరుచిరాపల్లి, నోయిడా, నవి ముంబై విమానాశ్రయాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 50 లక్షల ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (%ఇజ×%) కార్డులు జారీ చేయడంతోపాటు %ఇజ×% పోర్టల్‌ను పునరుద్ధరించి మరింత సులభమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన 6 నిర్దిష్ట మైనారిటీ సమూహాల పౌరసత్వ దరఖాస్తుదారులకు సాయం చేయడానికి "%జూూ%-2019" మొబైల్ యాప్ అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరును అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వీసా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజ్ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు-ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి- విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

### మంగళగిరిలో ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్

మంగళగిరి వెలుతురు ఆగస్టు 13:



మంగళగిరి పట్టణం జీఆర్ స్కూల్ రోడ్ లో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య మనవడు ఆర్.రోహిత్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను పరిశీలించారు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి కోసం చేనేత చీరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు

దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, అలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలి

కంట్రోల్ బోర్డుకు అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్‌లో బుధవారం ఫారెస్ట్ మినిస్టర్ ఛాంబర్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాగా, ఈ సమావేశానికి హాజరైన అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈ రఘు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకన్న, రవికంకర్, పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రమ ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. కాగా, అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో... స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ మంత్రి ప్రశ్నలు వేశారు. ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరం అయితే ప్రభుత్వం తరపున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరాన్మెంటల్ పరిరక్షకులు, సెంట్రల్ పీసీబీ అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్లు మంత్రి సురేఖకి పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. కంప్యూటరైజ్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు.



జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగ్ రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని... ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషితం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు. నీటి కలుషితం కావొద్దని... భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు. పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని... అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. అయితే, చాలా ముఖ్యమైన సమావేశానికి కొన్ని కంపెనీ ప్రతినిధులు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి ఆయా కంపెనీలు వారి సంస్థల్లోని చిన్న రకా ఉద్యోగులను పంపడం సరికాదన్నారు. పర్యావరణ శాఖ మంత్రి అనే ఛైర్ కి గౌరవం ఇవ్వాల్సి అనివార్యత ఉందన్న విషయం గుర్తించాలన్నారు. ఆ విషయాన్ని సదరు కంపెనీల ప్రతినిధులు తెలుసుకోవాలన్నారు. కంపెనీలకు అనుమతుల్లో ఉదాసీనత సరికాదని పీసీబీ అధికారులను హెచ్చరించారు. ఎక్కడైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చౌటుప్పల్ ఏరియా నుంచి పర్యావరణ పరిరక్షణ, నీటి కలుషితం మీద విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిపై చాలా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. పర్యావరణ చట్టాల మేరకు పీసీబీకి, రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని అధికారాలున్నాయన్న విషయం మరిచిపోవద్దన్నారు. నిబంధనలు, ప్రమాణాల మేరకు చర్యలు తీసుకుంటేనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. నీటి కలుషితం కూడా తగ్గుతుందని వివరించారు. రెయిన్ వాటర్ ను కలుషితం చేయకూడదన్నారు. గాలి కలుషితం చర్యలు సాధ్యమైనంత తగ్గించాలన్నారు. కలుషితం జరిగి మానవ ఇబ్బందులు జరిగే కంటే ముందు నివారిస్తే మంచిదని మంత్రి పరిశ్రమ ప్రతినిధులు, పీసీబీ అధికారులకు హితవు పలికారు. కరోనా తర్వాత చిన్న చిన్న విషయాలకే మరణాలు సంభవిస్తున్నాయని... అయితే, కరోనా తర్వాత పర్యావరణ పరిరక్షణ మరింత కీలకమైందన్నారు. సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరమన్న విషయం గుర్తించాలన్నారు. తమ కంపెనీల్లో ఏది ఎలా ఉందో వారికే బాగా తెలుసు అని గుర్తు చేశారు. అందుచేత, సెల్ఫ్ ఇన్‌స్పెక్షన్ చేసుకోవాలన్నారు. పీసీబీ తరపున కూడా రైడ్స్ జరుగుతాయని అన్నారు.

### గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీ

వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సీఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటిని తగ్గించేందుకు ఫీడర్లను సమర్థంగా నిర్వహించటంతో పాటు ఆయా కేటగిరీల వారీగా విభజించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ను స్థానికంగానే వినియోగించుకునేలా చేయటం ద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకునేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ట్రాన్స్ మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్ధంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు సెన్సర్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి- ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగింది.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్ కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్ స్వాపింగ్ లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి**

విద్యుత్ ఉత్పత్తి వ్యయం పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్ కు రూ.5-6 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ.4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి**

రాష్ట్రంలో పీఎం- సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అన్ని విద్యుత్ సంస్థల అందించే పౌర సేవల్ని వాట్సప్ మన మిత్ర ద్వారా అందించాలని పేర్కొన్నారు. ఏపీ జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లో వోల్టేజ్ సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాత పడిన విద్యుత్ లైన్లను కూడా ఏఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సీఎం సూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సీఎం సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం


చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసులు ప్రోద్బలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్.. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగ్ వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలు ఉంటాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టీడీపీ వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?.. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్లు ప్రేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారని విమర్శలు గుప్పించారు. సాక్షాత్తు పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్



కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ ల మార్పడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

- ఓటర్ జాబితాలో పేరుపై కాంగ్రెస్ సమాధానమివ్వాలి
- భాజపా నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ,ఆగస్ట్13( వెలుతురు):**
భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బిజెపి ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు- హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు- సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ-షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ చేసిన పని వల్ల మీడియా వాళ్లు తమ ఇంటికి వచ్చి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నారని మింతా దేవి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తమ ఫొటోలను ఎలా ముద్రిస్తారని మండిపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సాధారణ గృహిణికి సంబంధించిన వివరాలు, ఫొటోలను అనుమతి లేకుండా కాంగ్రెస్ నేతలు బయటకు ఎలా విడుదల చేశారని నిలదీశారు.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

- తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే - రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,ఆగస్ట్13( వెలుతురు):**
వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

- కనీస నిల్వలపై నిర్ణయం వాపస్




**న్యూఢిల్లీ,ఆగస్ట్13( వెలుతురు):**
ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు- బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు-బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

## రాజస్తాన్ రోడ్డు ప్రమాదంలో 11మంది దుర్మరణం

**జయపుర,ఆగస్ట్13( వెలుతురు):**
రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు- చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు- స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు-ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

## ఖజానా దొంగల పట్టివేత

- మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు-కున్నట్లు- సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు-కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో (ఔరశశిశ ఓ।÷ఔ్గ।÷్గ।÷సా) దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

## కొలిక్కిరానీ సినీ కార్మికుల సమస్య


- ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు- చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి. వీటితో పాటు- మరో రెండు షరతులు కూడా ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛాంబర్ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకొచ్చాం. వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటే, వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నాం. రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దాని కన్నా ఎక్కువ వేతనం తీసుకునే వాళ్లకు మరొక పర్సంటేజీ ఇవ్వాలని ప్రతిపాదించాం. ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్‌లతో మాట్లాడుకుని వస్తే, దీనిని పరిష్కరిస్తాం. దాదాపు నాలుగు గంటల పాటు- జరిగిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించాం. ప్రస్తుతం సానుకూల ధోరణిలో చర్చలు జరుగుతున్నాయని దిల్‌రాజు తెలిపారు.

## ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు

- కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ ప్రక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

## బెట్టింగ్ యాప్ కేసు

- ఇడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు- విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఇడి అధికారుల ఆరా తీసినట్లు- తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు- సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది. ఈ క్రమంలో వరుసగా సినీ నటులను విచారిస్తోంది. ఈ కేసులో ఇడి మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## మీరు దాడి చేస్తే..బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

- పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చోము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

## రాహుల్‌పైనా మీ విమర్శలు

- జగన్ తీరుపై మండిపడ్డ చామల

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పై వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై చామల స్పందించారు. ఏపీ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదనడం సరికాదు. చంద్రబాబు, రేవంత్ వల్లే రాహుల్ మాట్లాడలేదని జగన్ అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా ఆయన ఆలోచనా విధానం మారలేదు. ఏపీలో తప్పులు జరిగితే ఈసీ, మోదీని విమర్శించండి. వారిని తప్పుపట్టకుండా రాహుల్‌ను విమర్శించడమేంటి?విజయవాడ ధర్నాలో రాహుల్‌తో కలిసి జగన్ పాల్గొనాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# సంపాదకీయం..

# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?




బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది.

ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జీఎస్టీ, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం
- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు




**ఇస్లామాబాద్,ఆగస్ట్13( వెలుతురు):**
సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## శ్రీవారికి బంగారు లక్ష్మి కానుక

- బెంగళూరు భక్తుడి విరాళం




**తిరుమల,ఆగస్ట్13( వెలుతురు):**
బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మి పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.

## కుక్కల తరలింపు తీర్పు పరిశలిస్తా


- అభ్యంతరాల నేపథ్యలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి




**న్యూఢిల్లీ,ఆగస్ట్13( వెలుతురు):**
కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్డీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ।రె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు
- యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు
- యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు



**సిద్దిపేట,ఆగస్ట్13( వెలుతురు):**
యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## ఉచిత బస్సులతో మా బతుకులు రోడ్డున పడతాయి

- ఆటో డ్రైవర్లు ఆందోళన



**కర్నూలు,ఆగస్ట్13( వెలుతురు):**
ప్రభుత్వ ఉచిత బస్సు నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న తమ బతుకులు రోడ్డున పడతాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రాణాన్ని ఆటో సంఘాల తరఫున స్వాగతిస్తున్నాం. ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదు ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడతాయి ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం ఆటోలు ఎక్కేవారు తక్కువ అయ్యారు ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారు. అప్పు చేసి మరి ఫైనాన్స్ తో ఆటోలను కొనుగోలు చేశామన్నారు. ఉచితం ప్రకటించడం వల్ల మా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వెంటనే మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నాము లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర కింద 15 వేల రూపాయలు భతి చెల్లించాలి. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలు చేయాలి. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు
# శాశ్వత పరిష్కారం చూపాలి

**- పార్టీల పరంగా ఇస్తే బీసీలకు ఒరిగే లాభమేమి ఉండదు.**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:** బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పుడు రిజర్వేషన్ల అమలులో ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావడంలేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ యొక్క పార్టీలు రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టప్రకారం ఇచ్చినప్పుడే బీసీలకు నిజంగా న్యాయం జరుగుతుందనీ పార్టీలపరంగా ఇస్తే బీసీలకు ఒరిగేదేమీ ఉండదని అన్నారు. బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు తూతూ మంత్రంగా కాకుండా నిజమైన పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. బీసీల ఓట్లు కావాలి కానీ ఈ పార్టీలకి నిజమైన చిత్తశుద్ధి ఈ పార్టీలకి ఎక్కడా కనిపించడం లేదని లింగంగౌడ్ అసహనం వ్యక్తం చేశారు.

# జూబ్లీ బస్ స్టేషన్ ను మోడల్ బస్ స్టేషన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యం

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**కంటోన్మెంట్ వెలుతురు ఆగస్టు 13:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం జూబ్లీ బస్ స్టేషన్ డిపో, కంటోన్మెంట్ బస్ డిపో లలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు ,పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బస్ స్టేషన్ లోకి వచ్చే బస్సులు మెయిన్ గేటు లో ఆపి ప్రయాణికులను దించడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుందని, కంటోన్మెంట్ బోర్డు వారి స్థలాన్ని కొంత ఇప్పిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అధికారులు చెప్పడంతో ఎమ్మెల్యే వెంటనే కంటోన్మెంట్ సీఈఓ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ బోర్డు స్థలాన్ని అవసరమైతే ఆర్టీసీ వారికి నామ మాత్రపు ఫీజుతో లీజుకు ఇస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించడంతో వారు కూడా ఈ సమస్య పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి మహిళా శక్తి పథకం ద్వారా కంటోన్మెంట్ నియోజకవర్గం లోని మహిళలకు బస్సులను ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నామని, అదనపు బస్సులు అవసరమైతే నా దృష్టికి తీసుకువస్తే మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి అందిస్తామని,ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా నా దృష్టికి తీసుకువస్తే రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. జూబ్లీ బస్ స్టేషన్ ను మోడల్ బస్ స్టేషన్ గా తీర్చి దిద్దడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుంది

**- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**మంచాల వెలుతురు ఆగస్టు13:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలను ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద ప్రజల ప్రభుత్వం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన మాట ప్రకారం పక్కాగా ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇళ్లు లేని అర్హులైన ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తాం అన్నారు ప్రభుత్వం పెద ప్రజల కోసం ప్రవేశ పెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ కార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్ ఉపాధ్యక్షుడు తలారి కృష్ణ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ మార బౌరమ్మ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి రాజు గౌడ్ మార సురేష్ యండి అశ్రఫ్ చీరల జగన్ భాస్కర్ తదితరులుపాల్గొన్నా రు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారగోని రాములు గౌడ్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**మంచాల వెలుతురు ఆగస్టు13:**



మంచాల మండలం రంగాపూర్ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆరుట్ల గ్రామానికి చెందిన మారగోని రాములు గౌడ్ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు మారగోని కాటం గౌడ్ కల్పన ను ఆశీర్వదించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి ఆరుట్ల మాజీ సర్పంచ్ సుంకరి పాండరి నాథ్ గౌడ్ బీసీ మన ఆలోచన సాధన సమితి మాస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నరసింహ గౌడ్ బీసీ సాధన సమితి సభ్యుడు మారగోని సత్యనారాయణ గౌడ్ ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్ర మోతీరాం నాయక్ పాండల యాదయ్యగౌడ్ మాధగోని, జంగయ్య గౌడ్ చెరుకు సత్యనారాయణ గౌడ్ మారగోని మాసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యాచారం మండల కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**యాచారం వెలుతురు ఆగస్టు 13:** యాచారం మండల కేంద్రంలో దేశ స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు, బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిరంగా ర్యాలీ కన్వినర్ గోరిగే బీరప్ప ఆధ్వర్యంలో బుధవారం రోజున యాచారం మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బస్ స్టాండ్ నుండి యాచారం కేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు ఎగరేస్తూ, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, జాతీయ సమైక్యత-సమగ్రత స్ఫూర్తిని మేళవించారు. ఈ సందర్భంగా జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ, "ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన విద్యార్థులు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అని తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ, "ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ త్రివిధ దళాల సేవా గొప్పదనాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలి" అని పేర్కొన్నారు. ప్రజలందరూ దేశభక్తి, జాతీయ భావాలతో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు గోగికర్ రమేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్, నందివనపర్తి మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ లు పల్లపు నరేష్ మాధం జంగయ్య, ఉపాధ్యక్షులు పత్తి రాజు, గౌర లక్ష్మన్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపూరం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రంగారెడ్డి, నారిమల్ల రమేష్, యువ మోర్చా నాయకులు వంగూరి సాయి, పల్లపు రవీందర్, బూర సందీప్, నితిన్ తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో 85% ఫీజు రాయితీతో ఆన్లైన్ శిక్షణ

**- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం**

**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 13 :** భారతదేశపు స్వాతంత్ర్య దినోత్స వంను పురస్కరించుకొని నేషనల్ స్కిల్ అకాడమీ యువతీ యువ కులకు, విద్యార్థులకు మెరుగైన ఉ పాధి అవకాశాలు గల 100కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో 85% ఫీజు రాయితీ తో ఆన్లైన్ శిక్షణ అం దిస్తునట్లు అకాడమీ డైరెక్టర్ అడప వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు. ఆన్‌లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యా ప్తంగా ఆన్‌లైన్లో దరఖాస్తులను ఆ హ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ఇంట ర్ ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కం ప్యూటర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడా నికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది. మెరుగైన ఉద్యోగా లకోసం దేశ విదేశాలలో కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్వే ర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చు. డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొ మా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, మా స్టర్ ప్రోగ్రాం ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీ రింగ్ తో పాటు 100 కి పైగా లేటెస్ట్ సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటి లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పై థాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, మరియు బిజినెస్ అనలిటిక్స్ , దేవోప్స్ ఇంజనీరింగ్ , ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెం ట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇంజినీరింగ్, ఆర్ ప్రోగ్రామింగ్, డీప్ లెర్నింగ్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బిఐ , గేమ్ డెవలపింగ్, క్లౌడ్ కంప్యూటిం గ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చైన్, డీప్ లె ర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా ప్రోగ్రామింగ్, ఒరాకిల్, మిని టాబ్, లైనక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , ఎజైల్, నెట్వర్క్ , సెక్యూ రిటీ , సెలీనియం, సాస్ ప్రోగ్రామిం గ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్, సోషల్ మీడియా మార్కెంగ్, డిజిటల్ మా ర్కెటింగ్ లాంటి 100 కి పైగా అంత ర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సులు ఉన్నా యి. ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వా త పరీక్షలను నిర్వహిస్తారు. విజయ వంతమైన అభ్యర్థులు భారత ప్రభు త్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలలు వరకు ఉంటుంది, వివిధ సాఫ్ట్వేర్ సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకత ఏం టంటే వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుంది. SC, ST, BC, EBC, OBC, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు (PH), మహిళా అభ్య ర్థులు మరియు మాజీ సైనికులు మరియు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 85% ఫీజు తగ్గిం పునకు అర్హులు. ఇంటర్ ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కో ర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు www.nati onalskilla-cademy.in వెబ్ సైట్ లో ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోండి . మరిన్ని వివరాలకు 95058000 50,9505800047 ఫోన్ నంబ ర్లపై సంప్రదించండి.

# అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

**- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో బయటకు రావద్దు

**నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):** భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

# తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

**- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**

**- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**

**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## డివిజన్ లో ఎన్నో పనులు పెండింగ్ లో ఉన్న, జలమండలి అధికారులకు ఎన్నిసార్లు సూచించిన పనులు జరగట్లేదు

**- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 13:** బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లో ఎన్నో పనులు పెండింగ్ లో ఉండని జలమండలి అధికారులకు ఎన్నిసార్లు సూచించిన పనులు జరగట్లేదు అని అధికారులను ఆగ్రహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు జలమండలి మేనేజర్ ఉమామహేశ్వర్ మరియు చివరేజ్ సూపర్వైజర్ సుబ్బయ్యను పరిష్కరిస్తాలేరని వాళ్ల మీద మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వారి వెంబట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జాకి, ప్రియ రాజ్, జైస్వాల్, కొండయ్య, అజార్, సందీప్, శేఖర్, మోషిన్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికూల వాతావరణ పరిస్థితులు

**- శంషాబాద్‌కురావాల్సిన ఐదు విమానాల దారిమళ్లింపు**




**హైదరాబాద్,ఆగస్ట్13( వెలుతురు):** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావలసిన ఐదు విమానాలను అధికారులు దారిమళ్లించారు. పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావాల్సిన మూడు విమానాలను విజయవాడకు మళ్లించిన ఆధికారులు.. మరో రెండు విమానాలను తిరుపతి, బెంగళూరుకు మళ్లించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో దారి మళ్లించినట్లు- తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణతో పాటు- ఏపీలో పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన రహదారులు చెరువుల్లా తలపిస్తున్నాయి. తెలంగాణ, ఏపీల్లో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ , యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.

# 3 రోజులు భారీ వర్షాలు..

**- పశువులు గొర్లు మేకలను కాపాడుకోవాలి..**

**- పశు వైద్యాధికారులు శ్రీనివాస్ రవీందర్**



**ఇనుగుర్తి/ నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 13:**




భారీ వర్షాల దృష్ట్యా ఆవులు,ఎడ్లు,గేదెలు,గొర్రెలను,మేకలను కాపాడుకోవాలని నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాల పశువైద్యాధికారులు శ్రీనివాస్ ఎం.రవీందర్ రైతులు, గొర్రెలు మేకల పెంపకం దారులకు సూచించారు. బుధవారం వారు వేరువేరుగా మాట్లాడుతూ..వాతావరణ శాఖ మూడు రోజులపాటు జిల్లాలో అధిక వర్షాలు ఉన్నట్లు ప్రకటించింది.తమ పశువులను మేకలను గొర్రెలను మేత కోసం లోతట్టు ప్రాంతాలకు తీసుకు వెళ్లకుండా పశువుల పాకల్లోనే మేత అందించాలన్నారు. చెట్ల కింద పశువులను మేకలను కట్టేయొద్దని ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వర్షాలలో తడిసిన కరెంటు పోల్స్ వద్ద పశువులను తిరగకుండా చూడాలని లేని పక్షంలో కరెంటు షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# నెల్లికుదురు పోలీస్ తక్షణ స్పందన..

**- వర్షాలకు దెబ్బతిన్న రోడ్డుకు మ్మరమ్మతులు**




**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 13:**

వర్షానికి దెబ్బతిన్న రోడ్డు పట్ల పోలీస్ తక్షణమే స్పందించి మరమ్మతులు చేయించిన ఉదంతం మానుకోట జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని వావిలాల స్టేజి సమీపం తొర్రూరు మానుకోట ప్రధాన రహదారి వర్షపు వరదకు పాడైపోయి అస్తవ్యస్తమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.దీంతో నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు తక్షణమే స్పందించి జెసిబి యంత్రాన్ని తెప్పించి తన పర్యవేక్షణలో సిబ్బందితోపాటు వెంటనే మరమ్మతులు చేయించారు.దీంతో వాహనాల రాకపోకలు కొనసాగి ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఎస్సై రమేష్ బాబు చొరవ పట్ల పలువురు అభినందించారు.

# మహిళా సంఘాలను మోసం..

**- వ్యక్తికి జైలు శిక్ష జరిమాన విధించిన కోర్టు.**

**- ఎస్సై రమేష్ బాబు**

**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 13:**

మహిళా సంఘాలను మోసం చేసిన కేసులో న్యాయస్థానం వ్యక్తికి జైలు శిక్ష జరిమానా విధించింది.ఎస్సై చిర్ర రమేష్ బాబు కేసు పూర్వాపరాలను వివరిస్తూ..2015 సం.లో మండలంలోని నారాయణపురం (ప్రస్తుతం కేసముద్రం మండలం లో ఉంది) గ్రామానికి చెందిన వరలక్ష్మి గ్రామైక్య సంఘం వివోఏ హెల్పర్ గా అదే గ్రామ పరిధికి చెందిన జాటోతు రామ్మూర్తి పనిచేస్తున్నాడు. సంబంధిత సంఘం ఆధ్వర్యంలో 20 మహిళా సంఘాలకు చెందిన రూ.4,15,781 డబ్బులను అక్రమంగా రామ్మూర్తి సొంతానికి వాడుకున్నాడు. దీంతో సంఘం అధ్యక్షురాలు కోయగిరి అనిత అప్పటి ఎస్సై ఉపేందర్ రావుకు రామ్మూర్తి పై ఫిర్యాదు చేసింది. నాటి ఎస్ఐ ఎఫ్ఐఆర్ చేసి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు.తొర్రూరు స్టేషన్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనంద్,రేవతి దేవిలు 24 మంది సాక్షులను ఎగ్జామిన్ చేసి నిందితునికి 1 సంవత్సరం జైలు శిక్షతోపాటు రూ.5000 జరిమానా విధించారు. కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన పిసి లింగాల రాంబాబు ను, డీఎస్పీ కిషోర్ కుమార్,సీఐ గణేష్ లను లను న్యాయమూర్తి అభినందించారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు..



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 13:**

మానుకోట జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి యూరియా కోసం రైతులు బుధవారం పోటెత్తారు. పంటలకు నత్రజని అందించే సీజన్ కావడంతో ఒకేసారి వివిధ గ్రామాల నుంచి నెల్లికుదురు పిఎసిఎస్ కు తరలిరావడంతో చాలా సమయం పాటు బారులు తీరారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సమయాన్ని వెచ్చించి యూరియా కోసం క్యూలైన్లలో నిలబడి ఉండడం భరించలేకపోతున్నామని వెంటనే ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. ఓ పక్క వ్యవసాయాధికారులు యూరియా కొరత లేదని ప్రకటిస్తున్నారని, ఇక్కడేమో యూరియా కొరతతో రైతులు గంటల తరబడి వేచి ఉంటున్నామన్నారు. కాగా పిఎసిఎస్ సేల్స్ మెన్ పూర్ణచందర్ మాట్లాడుతూ.. 30 టన్నుల యూరియా వచ్చిందని కలవడంతో రైతులు ఒకేసారి రావడం వల్ల రద్దీ ఏర్పడిందన్నారు. రోజుకు ఒక 20 టన్నుల చొప్పున యూరియా సరఫరా చేస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు.

# నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం

## నూతన పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మి గౌడ్




**కేసముద్రం వెలుతురు ఆగస్టు 13:**

కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన



వివోఏ ల సంఘం మండల అధ్యక్షురాలు తీగల సునీత–శ్రీనివాస్ ల కుమార్తె మనస్విని వివాహం వరుడు ప్రశాంత్ గౌడ్ తో నర్సింహులపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై



మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసిఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న, వివోలు మేడి లక్ష్మి చాగంటి శ్రీనివాస్ తీగల శ్రీనివాస్ మనోజ్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 13**

మండలం జనం పెల్లి మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మేనల్లుడి వివాహము చౌటుప్పల్ లోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రామన్నపేట మండలం ఇస్కిల్లా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైల ప్రతాప్ రెడ్డి కుమారుడి వివాహము వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఆయన వెంట ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ దోమల సతీష్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,



మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, నాయకులు అవుల నరేందర్, కోళ్ల కిషన్, జెట్టి సైదులు, గంగుల రాఘవరెడ్డి ,కావటి లింగయ్య, పోషబోయిన భద్రయ్య, నక్క నరేందర్, సింగం మల్లేశం, నల్ల సైదులు, మెడబోయిన మహేష్, బీరం రాంరెడ్డి, వల్ల మల్ల అశోక్, ఎడ్ల సురేష్, గట్టు శేఖర్, పోతుల స్వామి, సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు వివాహ వేడుకలకు హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 13**

మండలం దుబ్బాక గ్రామానికి చెందిన కంబాలపల్లి ధనుంజయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు .రామన్నపేట పట్టణానికి చెందిన ఆకవరపు నర్సింహ చారి కుమార్తె వివాహానికి హాజరైయారు.నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి జగదీష్ కుమార్తె వివాహానికి హాజరైయారు.రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన అల్లె పరమేష్ సోదరి వివాహానికి హాజరైయారు. తదినంతరం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాటం వెంకన్న కుమారుడి వివాహానికి హాజరైయారు. నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

**- రాబోయే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన కేంద్ర మంత్రి**

**- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కోరిన బండి సంజయ్**

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 13:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్ ఝా లకు ఫోన్ చేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయం నుండి ఆయా కలెక్టర్లకు ఫోన్లు చేసి ఆయా జిల్లాల్లో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. రానున్న మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలపై ఆరా తీశారు. అకస్మిక వరదలు సంభవిస్తే ఎన్డీఆరెఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించు కునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల పరిధిలో ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా 24 గంటలు అందుబాటులో సిబ్బంది సేవలను ఉంచాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలకు సూచించారు.

# దశదినకర్మకు హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 13**

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో డాక్టర్ నకరికంటి అశోక్ తండ్రి ఎర్రోళ్ల మల్లయ్య గారి దశదిన కార్యక్రమం లో నకిరేకంటి అశోక్ గారి తండ్రి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు ఘటించారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ మండల అధ్యక్షులు రావిటి మల్లికార్జున్, కాసర్ల లింగం, జంపాల నరసింహ, కాటిరేవు బాల, నరసింహ, ఎర్రోళ్ల నరసింహ, ఎర్రోళ్ల యాదయ్య, ఎర్రోళ్ల స్వామి, ఎర్రోళ్ల తారకం, కాసర్ల రామచంద్రం, కాసర్ల నరసింహ, ప్రకాష్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాంలో భాగంగా మహనీయుల విగ్రహాల శుద్ధి , తిరంగా ర్యాలీ...

**- కొత్తపల్లి లో ప్రతి ఇంటి పై జెండా ఎగరవేయాలి...**

**కొత్తపల్లి వెలుతురు ఆగస్టు 13:**

హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున కొత్తపల్లి జోన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు స్వామి వివేకానంద, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. తదనంతరం కొత్తపల్లి పట్టణంలోని పురవీధుల గుండా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తునూరి హరీష్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో భారతదేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. మన త్రివిధ దళాల శక్తి ప్రపంచా దేశాలకు తెలిసిందని , భారతదేశ కీర్తిని చాటి చెప్పేలా దేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ దిశలో దేశ దేశ ఐక్యతను చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు కంచ శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్





వేముల చంద్ర శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల హరి ప్రసాద్, స్వర్గం నరసయ్య, మేకల నరేష్, నరాల రాజకుమార్, వేముల శివ కుమార్ బిజెపి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు



సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహ ఆవిష్కరణ జగిత్యాలలో పాల్గొన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు. డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యన మహేష్ కుమార్

**జగిత్యాల వెలుతురు ఆగస్టు 13:**

# విద్యాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 13 :**

సంగారెడ్డి జిల్లా :- దేశాభివృద్ధిలో విద్యావంతుల పాత్ర చాలా గొప్పదని విద్యార్థులంతా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో ? 50వేల విలువగల వాలిబల్,క్రికెట్,షటిల్ స్కిప్పింగ్, చెస్





తదితర క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల, గురువుల ఆశయ సాధన కోసం ముందుకు సాగితే సహృదయంతో ఉన్న దాతలు ముందుకు వస్తారని ఆయన తెలిపారు. తాను గతంలో చంద్రశేఖర్ ఆచార్యతో కలిసి ర్యాకల్ మరియు వాసర్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణం మరియు విద్యాసామాగ్రి తినే ప్లేట్లు మరియు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ పుస్తకాలు మరియు ఇతర విద్యాసామగ్రిని గతంలో పంపిణీ చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాల విద్యార్థులందరికీ ఉపయోగపడే క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల నిఘంటువులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిహెచ్ఎం మన్మధ కిషోర్ కి ధన్యవాదములు అన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఎస్ సేవా ఫౌండేషన్ బాద్యులు శ్రీనివాసు, మునీర్,చంద్రశేఖర్,సాయి దత్త , సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య ఉపాధ్యాయులు అశోక్ గౌడ్, రాజశేఖర్,వెంకట్రావు, హమీద్, రాజయ్య, జైపాల్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

## అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 13 :**
ప్రపంచ విజ్ఞాన అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ లో తమవంతు పాత్రను పోషించాలని తిరువనంతపురం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్ రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పని చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు . మానవ జీవితంలో సైన్స్ అనేది ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని దానిని ఎంతగా అభివృద్ధి పరుస్తే అంత సమాజం ఉన్నతంగా జీవిస్తుంది అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు అనేక రకాలైనటువంటి ఆవిష్కరణలో చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తగిన స్థలాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్ గౌడ్ . ఉపాధ్యాయులు రాజశేఖర్ వెంకట్రావు రాజయ్య చంద్రశేఖర్లక్ష్మణరావు ధన్సింగ్ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, జిల్లా కమిటీ సభ్యులు



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 13 :**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని అవుదత్పూర్ గ్రామ చెందిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి తమ్ముడు ధనరాజ్ కూతుర్లు నూతన వస్త్రధారణ సంఘం కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ గౌస్ చిస్తీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి %c% జిల్లా అధ్యక్షులు కృష్ణ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కుటుంబ సభ్యులు వచ్చిన వారికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనోద్దీన్ ఖురేషి, అంబేద్కర్ పూలే సేవ సమితి జిల్లా కార్యదర్శి అఖిల్,ఖేడ్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు,న్యాల్ కల్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, శివానంద తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

**- వాహన దారులతో ప్రతిజ్ఞ చేయించిన ఆర్టీవో వెంకటయ్య...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**
మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని జహీరాబాద్ ఆర్టీవో వెంకటయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్ లోగల ఆర్టీవో కార్యాలయంలో వాహనదారులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ...గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారన్నారు. వాటి నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆర్టీవో వెంకటయ్య పిలుపునిచ్చారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**



గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా, చెరువుల నిండి వాగులు వంకలు పొరలే అవకాశం ఉన్న కారణంగా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గం ప్రజలకు పలు సూచనలు చేశారు. వర్షానికి తడిసి ఉన్న కరెంటు పోల్స్ ను ముట్టుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉతికిన బట్టలు ఇనుప తీగ దండాలకు ఆరవేయకండి ఎందుకంటే ఇప్పుడు కురుస్తున్నా వర్షాల వల్ల ఇనుప తీగ కు కరెంటు వచ్చే ప్రమాదం ఉంటుందని కావున జాగ్రత్తగా ఉండటం మంచిదని తెలిపారు. పశువుల కాపరులు గొర్రెల మందలను వీలైనంతవరకు వర్షం, తగ్గేవరకు మేపడానికి వెళ్లకూడదని తెలిపారు. పాత ఇళ్లలో వ్యవస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని కోరారు. వర్షాల వల్ల ఇంకా ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందగలరు వారు ప్రజలకు మనవి చేశారు. అధికారులు, పార్టీ నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సుభాష్ చంద్ర బోస్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేపట్టిన బిజెపి నేతలు...







**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 13:**
తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా నార్త్ జోన్ ఎన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం, అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని , పార్టీ సూచన మేరకు ఆగస్టు 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించిందన్నారు. అందులో భాగంగా ఆగస్టు 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు కట్కూమ్ లోకేష్, వెన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు..

### ఈస్ట్ జోన్ పరిధిలో.. కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో...

హర్ ఘర్ తిరంగ లో భాగంగా ఈస్ట్ జోన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో తోట సాగర్ అధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహమును నీటితో శుద్ధి చేసి , ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ బీజేపీ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్ , సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఇట్టి ప్రోగ్రాంలో అంజిరెడ్డి, ఊసుకమల్ల సంజీవ్, బాసబత్తుల మహేష్, తోట అనిల్, రవీందర్, హరీష్, రవి, అంజిరెడ్డి, మరియు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అత్యాచార యత్నం కేసులో నిందితునికి 5 సంవత్సరాల జైలు శిక్ష ... 10 జరిమానా

**- శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఐపిఎస్.**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**
మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితునికి 5 - సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు 10 వేల రూపాయలు జరిమానాను విధిస్తూ గౌరవ స్పెషల్ పోక్సో జడ్జి జయంతి తీర్పు ఇచ్చారని సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు కేసుకు సంభందించిన పూర్తి వివరాలు వెల్లడించారు. చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచార యత్నం నేరం సంఖ్య: 51/2020- సెక్షన్ 354,A 448,506,, IPC Sec 7 r/w 8 of POCSO Act2012, కేసులో హిర్యాది కూతురు వయస్సు 14 సంవత్సరాలు, తేది: 07.07.2020 నాడు మధ్యాహ్నం సమయంలో తమ ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న బాలిక పై, అదే తండాకు చెందిన నిందితుడు రాథోడ్ సంజీవ్ అక్రమంగా బాలిక ఇంటిలోకి పోయి అసభ్యంగా ప్రవర్తించి, ఆమె చేయి పట్టుకుని బలవంతంగా తనతో లైంగిక కోరిక తీర్చమని బలవంత పెట్టగా, మైనర్ బాలిక భయపడి అల్లరి చేయగా నిందితుడు ఆమెను భయపెట్టి ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించి పారిపోయినాడు, అట్టి వ్యక్తిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ. కె. గణేష్ ఎస్. ఐ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి నిందితుడు రాథోడ్ సంజీవ్ కు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

### నిందితుని వివరాలు:

రాథోడ్ సంజీవ్ తండ్రి భీమ్ సింగ్, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, కులం: ఎస్టీ (లంబాడ), నివాసం మద్దులై తండా, మండలం జహీరాబాద్ జిల్లా సంగారెడ్డి. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి కె. గణేష్ ఎస్.ఐ, ప్రస్తుత ఎస్.ఐ. కె.రాజేందర్ రెడ్డి, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ కృష్ణ, కోర్ట్ లైజనింగ్ అధికారి హెడ్.కానిస్టేబుల్ శంకర్, కె.సత్యనారాయణ ఎస్ఐ.లను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఐపిఎస్ అభినందించారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**మెదక్ వెలుతురు న్యూస్. ఆగస్టు 13:**



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు ఎస్పీ మహేందర్,ఆర్డీవో రమాదేవి,ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.పోలీస్ శాఖ ద్వారా ముఖ్య అతిథులకు గౌరవ వందనం స్వీకరణ,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత సాంస్కృతిక ప్రదర్శనలు,స్టాల్ ఏర్పాటు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎటువంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బోధనలో బోధనోపకరణాలతో సృజనాత్మక పెరుగుతుంది.

**-జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్**

**మెదక్ జిల్లా తూప్రాన్ వెలుతురు న్యూస్ ఆగస్టు-13:-**





మెదక్ జిల్లా తూప్రాన్ సమీకృత వసతి గృహంలో మండల స్థాయి పాఠశాలల బోధనోపకరణల ప్రదర్శన మేళా కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ప్రారంభించారు.ఈసందర్భంగా డీఈవో రాధా కిషన్ ఆర్పిఓ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి,సకరాత్మక అంశాలు పెంపొందించబడతాయని తెలుపుతూ ఆయా పాఠశాలల వారీగా తయారు చేసి తరగతి గదుల్లో ప్రదర్శించిన తెలుగు,ఇంగ్లీష్,సైన్స్,గణితం,ఉర్దూ పాఠ్యాంశాలకు సంబంధించిన బోధనోపకరణాలను పరిశీలించి వాటి ఉపయోగ విధానాన్ని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు.ఈ బోధనోపకరణాల ప్రదర్శన మేళాలో తూప్రాన్ ప్రాథమిక పాఠశాల మరియు అల్లాపూర్ పాఠశాలలు బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీఈవో ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభావతి, తూప్రాన్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న వదన,ఫ్లోరెన్స్,మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ తోపాటు మండల పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ ఉపాధ్యాయులు,సీఆర్పీలు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మత్తు నివారణ చర్యల పై విద్యార్థులకు సూచనలు



**తూప్రాన్ వెలుతురు న్యూస్, ఆగస్టు-13:**
మెదక్ జిల్లా తూప్రాన్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం "నిశాముక్త్ భారత్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలు నివారించడానికి సహకరించాలని, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.తూప్రాన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్సైలు శివానందం,యాదగిరి, జ్యోతి,ఏఎస్సై వాణి మరియు పోలీసు సిబ్బంది పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి

**- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**
ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మొగుడంపల్లి గ్రామానికి చెందిన చాకలి అంజమ్మకి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి కింద 2 లక్షల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించి మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకుచేరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సంధర్భంగా లబ్దిదారులు కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అల్గోల్ నుండి పొట్టిపల్లి రోడ్డు వెళ్ళే మార్గం.... తాత్కాలికంగా మూసివేత

**- జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీ నాథ్ వెల్లడి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**
రాబోయే మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నా కారణంగా సంగారెడ్డి జిల్లా అల్గోల్ నుండి పొట్టిపల్లి రోడ్డు మార్గాన్ని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో తాత్కాలికంగా మూసివేయబడినది జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీ నాథ్ తెలిపారు. వారు మాట్లాడుతూ... అల్గోల్ నుండి పొట్టిపల్లి కు వెళ్ళే రోడ్డు మార్గంలో వాగు ప్రవహిస్తున్నందున బ్రిడ్జ్ ప్రమాదకరంగా ఉండటంతో రోడ్డు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేయబడిందని తెలిపారు. ఇట్టి విషయాని పొట్టిపల్లి గ్రామ వాహన దారులు గమనించి నిమ్జ్ రోడ్డు మార్గంలో ప్రయాణించ గలరని ఎస్ఐ కాశీ నాథ్ పొట్టిపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా(ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికి పోలీస్ శాఖ వారు తరపున ముందస్తు సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది వాతావరణ శాఖ సూచనలో భాగంగా బారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరడమైనది. అత్యవసర సమయాల్లో తప్ప అనవసరంగా బయటకు వెళ్ళకూడదు. వ్యవసాయ రైతులు ఇంటి వద్దనే ఉండాలని పంట చేనులోకి వెళ్లకూడదని అలాగే రైతులు విద్యుత్ స్తంభాలు మోటారు బావి వద్ద జాగ్రత్తలు పాటించాలి. ఉరుములు మెరుపులు పిడుగులు పడే పరిస్థితుల్లో వ్యవసాయ రైతులు తమ పంట పొలాల వైపుకు వెళ్లకుండా ఉండాలి. చెరువులు కుంటలు పొంగిపొరులుతున్న నేపథ్యంలో అటువైపుగా ఎవరు వెళ్ళకూడదు. భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఏదైనా సమస్య వచ్చిన వెంటనే 100 నంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తమ పోలీస్ సిబ్బంది స్పందించి వెంటనే సమీప ప్రాంతానికి వచ్చి మీ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా నేత్ర, అవయవ దానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**

ప్రపంచ అవయవ దాన దినోత్సవం ని పురస్కరించుకుని జనహిత సేవా సమితి సభ్యులు పాతకాల కుమార్ కుటుంబ సభ్యులు భార్య రేణుక, కుమారుడు ఆదిత్య వర్ధన్ లు నేత్ర, అవయవ దానం కొరకు అంగీకారం తెలపడం జరిగింది. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ వారికి డోనర్ కార్డ్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదశయా ఫౌండేషన్ వారి సహకారంతో నేత్ర, అవయవ, శరీర దానం కొరకు అవగాహన సదస్సు లు నిర్వహించి జనహిత సభ్యులు, కుటుంబ సభ్యులు ప్రజల నుండి అంగీకార పత్రాలు స్వీకరించి ఐదు నేత్ర దాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రజలు అపోహలు వీడి మరణానంతరం వృధా అయ్యే నేత్ర, అవయవాలని దానం చేసి మరణించిన జీవించి ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపి మన కళ్ళ ద్వారా మరల ఈ ప్రపంచాన్ని చూసే మహత్తర అవకాశం ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని నేత్ర అవయవ దానం కొరకు ప్రజలు అపోహలు వీడి అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు.

## మందమర్రి లోనీ కార్మెల్ నూతన డిగ్రీ కాలేజ్ ను ప్రారంభించిన మంత్రి వివేక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**

మందమర్రి లో ఏర్పాటు చేసిన కార్మెల్ కొత్త డిగ్రీ కాలేజ్ ను తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కి విద్యార్థులు, స్కూల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు

మంత్రి మాట్లాడుతూ ఈ కాలేజ్ తెరుచుకోవడంతో ఇక్కడి పిల్లలకు ఉన్నత చదువుల అవకాశాలు పెరుగుతాయి. మంచి విద్య అందించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. పట్టణ, పల్లెల్లో విద్యా సదుపాయాలు పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మందమర్రిలో ఈ డిగ్రీ కళాశాల ప్రారంభం అవ్వడం వలన విద్యార్థులకు చాలా మంచి అవకాశం ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, టీచర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్లో మరుగుదొడ్లు లేక వినియోగదారులు ఇబ్బందులు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**



మందమర్రి మార్కెట్ లో సామూహిక మరుగుదొడ్లు లేక కొనుగోళ్ల కోసం వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ఇక్కడి నుంచి మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, బెల్లంపల్లి, కాగజునగర్ ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా చాలామంది వివిధ పనుల నిమిత్తం మార్కెట్ కు వస్తూ పోతూ ఉంటారు. వారు బాత్రూమ్ కు వెళ్లాలంటే మరుగుదొడ్లు అందుబాటులో లేవు. చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ వెంకటస్వామి గెలిచిన తర్వాత రెండేళ్ల క్రితం మరుగుదొడ్డి నిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించారు. పనులు కూడా 80 శాతం పూర్తి అయింది. అనంతరం వివిధ కారణాలతో పనులు నిలిచిపోయాయి. దీంతో ముఖ్యంగా మహిళలు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి. ముఖ్యంగా రెండు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసిన కాలేజ్ ఓపెన్ అవుతుంది గాని, మార్కెట్లో ఉన్న టాయిలెట్స్ మాత్రం ఓపెన్ కావడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- **ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్ పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్**
- **గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి...**
- **బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు...**
- **అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు...**
- **కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155**







**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 13:**

జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. న్యాల్కల్ మండలంలోని నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, ప్రయాణాలు చేయకూడదని సూచించారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు, గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 – 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమలో వారితోపాటు జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ్, నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు.

# తూప్రాన్ గీతా మందిరంలో ఈ నెల 16 న శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- **మహాభిషేకం, ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టుట, శోభాయాత్ర**
- **56 రకాల వంటకాలచే మహానైవేద్యం,**




**తూప్రాన్, ఆగస్టు, 13 వెలుతురు న్యూస్ :**

తూప్రాన్ గీతా మందిరంలో ఈ నెల 16 న శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నందున భక్తులు హాజరై దేవుని కృపకు పాత్రులు కావాలని గీతా భక్త బృందం పిలుపునిచ్చారు. ఆలయ పూజారి ఉదయ్ శర్మ, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మహాభిషేకం, ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టుట, శోభాయాత్ర, చ్ఛప్పన్ భోగ్ 56 రకాల వంటకాలచే మహానైవేద్యం సమర్పించి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి... స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంఎ శ్రావణమాస బఎ అష్టమి తేది: 16-08-2025 శనివారం రోజున తూప్రాన్ లో నెలకొనియున్న శ్రీశ్రీశ్రీ గోపాల కృష్ణుని జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవముగా జరుగును. గీతా మందిర దేవాలయములో శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణుని సేవించి అనేక మంది యువతీ యువకులు వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం పొందియున్నారు. గతంలో అనేక లక్షల జపాలు, తర్పణాలు గావించినాము. కావున భక్తులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొని స్వామి వారి పరిపూర్ణ ఎ అనుగ్రహ ఆశీస్సులు పొందగలరు. కార్యక్రమ వివరములు: 16-08-2025 శనివారం :ఉ? 8-01 నిఎ నుండి గణపతి పూజ, స్వస్తివాచనం, దేవతా హ్వానం, కలశ స్థాపన శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ స్వామివారికి అష్టాదశ (18) ద్రవ్యములు, ఫలరసాలతో మహాభిషేకం, సాఎ5-00గం?లకు గీతాపారాయణము, శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ వారికి విశేష తులసి, పుష్ప సహస్రార్చన మరియు (12ఏళ్ళలోపు) పిల్లలచే ఉట్టి కొట్టే కార్యక్రమము తదుపరి స్వామివారి భారీశోభాయాత్ర తదుపరి, చ్ఛప్పన్ భోగ్ 56 రకాల వంటకాలచే మహానైవేద్యం, స్వామివారి " డోలారోహణము" మరియు "అన్నప్రసాద వితరణ" వుండును. 16తేదీ నాడు సాఎ 6:00 గం? బాల బాలికలు, మరియు భక్తులు (శ్వేత వస్త్రములు) ధరించి వచ్చి శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు. భక్తులు అందరు తులసీ దళాల మాలలు తీసుకొని రావాలని సూచించారు. మీ పిల్లలను కృష్ణుడి వేష ధారణ చేయించి సకాలంలో తీసుకోరావలనీ తెలిపారు. కావున భక్తులు సకాలంలో వచ్చి విశేష కార్య క్రమములో పాల్గొని స్వామి వారి అనుగ్రహ ఆశీస్సులు పొందాలని తెలిపారు.

# జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్ష సూచన.

- **వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అప్రమత్తమైన జిల్లా అధికారులు.**
- **ప్రజలు అత్యవసరం అయితేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి.**
- **అత్యవసర పరిస్థితులు అయినందున అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు.**
- **ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్-9391942254 కు సమాచారం ఇవ్వండి.**
- **క్షేత్రస్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ 13:**

ఆగస్టు 14 తారీకు ఉదయం నుండి ఆగస్టు 16వ తారీకు ఉదయం వరకు మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి మాట్లాడారు.జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు.భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేశామన్నారు. తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు.పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు.అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని,ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు.పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు,బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్,రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ,క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సూచించారు. ఎక్కడా కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం,మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నారన్నారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ పునరుద్ధరించి దారిమళ్ళింపు చర్యలలో పోలీసు సిబ్బంది క్రియాశీలంగా పాల్గొని ఆదేశించినట్లు తెలిపారు.మున్సిపల్




మరియు పంచాయతీరాజ్ సమన్వయంతో క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ,అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని,ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.

## నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**

ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ చదువుతున్న నిరుపేద విద్యార్థులకు క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ వారు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో సంస్థ డివిజనల్ మేనేజర్ రెల్ల చంద్రశేఖర్, సీనియర్ ఏరియా మేనేజర్ పోకల నరసింహారావు, చెన్నూర్, పెద్దపల్లి శాఖల మేనేజర్లు సిరిపంగి నాగరాజు, శ్రీధర్లతో కలిసి విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులు అందజేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ మార్కులతో 10వ తరగతి పూర్తి చేసిన దమ్మ లాస్య, తోటపెల్లి మౌనిక, సందనవేని పూజ, గొమాస అశ్రిత లకు ఇంటర్మీడియట్ విద్య కొరకు ఉపకార వేతనాలు అందించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా నేడు పాఠశాలలకు సెలవు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 14వ తేదీన జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని యాజమాన్యాల క్రింద నిర్వహించబడుతున్న పాఠశాలలకు సెలవు ఇవ్వడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## భీమారం ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం - రూ. 7,05,000/- ఆదాయం



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13



మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బుధవారం బహిరంగ వేయగా రూ. 7,05,000/- ఆదాయం వచ్చినట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా తెలిపారు. వచ్చిన ఆదాయం తో నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సిసం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఈరోజు భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. తొమ్మిది మంది స్థానికులు, వ్యాపారస్తులు పోటాపోటీగా వేలం లో పాల్గొన్నారని ప్రాజెక్ట్ అధికారిణి తెలిపారు. చివరి వరకు వేలం లో పోటా పోటీగా పాల్గొని రూ. 7,05,000/ లకు భీమారం కు చెందిన ఆకుదారి బాబు నెగ్గించుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు వేలంపాట కమిటీ సభ్యులు (ఐటీడీఏ అధికారులు) ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి సర్వయ్య, ఉద్యాన అధికారి సందీప్ కుమార్, మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్, ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి, ఫారెస్ట్ డిప్యూటీ రెంజర్ సుధాకర్, బీట్ ఆఫీసర్ అంజిత్, నర్సరీ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు రైల్వే అండర్ పాస్ లకు భారీగా చేరిన వర్షం నీరు రాకపోకలు బంద్.



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో మంగళవారం రాత్రి నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలోని తాండూరు, ఐబీ కొత్తపల్లి రైల్వే అండర్ పాస్ లోకి భారీగా వర్షపు నీరు చేరింది, దింతో రాకపోకలకు నిలిచిపోవడంతో జన జీవనం స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి మండలంలో పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## గుంతలుగా మారిన బెల్లంపల్లి పట్టణ మెయిన్ రోడ్డును పునర్నిర్మించాలి

- యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి.
- సంయుక్త కిసాన్ మోర్చా - సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల డిమాండ్.



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
బెల్లంపల్లి పట్టణ రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ నుండి కన్నాల ఫ్లైఓవర్ వరకు కొత్త రోడ్డు నిర్మించాలని, చౌరస్తా ,ఏఎంసీ, గాంధీ విగ్రహం, అంబేద్కర్ చౌరస్తా, కన్నాలాఫ్లైఓవర్ వరకు రోడ్డు గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే నూతన రోడ్డు నిర్మించాలని, అంతవరకు తాత్కాలికంగానైనా గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రధాన రోడ్లను పరిశీలించి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షం పడితే, గుంతల్లో నీరు నిండి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తూతూ మంత్రంగా గుంతలను పూడ్చడం కాకుండా, శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, స్థానిక మున్సిపల్ కమిషనర్, తక్షణమే చొరవ తీసుకొని శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో చేసే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు టి. మణి రామ్ సింగ్, (టిఏజియుఐ) ఎండి. చాంద్ పాషా (ఐ ఎఫ్ టి యు) అంబాల మహేందర్ (సింగరేణి గని కార్మిక సంఘం) గోగ్గర్ల శంకర్, వెల్పుల శంకర్, దాసరి కుమార్, దుగుట రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న 72 గంటలు హై అలర్ట్



అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్
వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించండి రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణ రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ వరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్లరాదన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదన్నారు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్లరాదు. అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుండి బయటకు రావాలి అన్నారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్&బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారికేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేకంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

## గత మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు

- వరద పరిస్థితులలో ప్రజారక్షణకు అప్రమత్తత చర్యలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
వాతావరణ శాఖ నివేదిక ప్రకారం భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజల రక్షణకు అధికార యంత్రాంగం అప్రమత్తత చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని పలు లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, చెరువులు కుంటల వద్ద వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యం, తక్షణ సహాయం కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736-250501 ఏర్పాటు చేసి 24 గంటలు తక్షణ సహాయ





చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వంతెనలు, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయినప్పుడు మాత్రమే బయటకు రావాలని, జిల్లాలో జరిగే ఘటనలు, వరద నీటి సమాచారం తక్షణమే కంట్రోల్ రూమ్ కు అందించాలని, ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నాము వీలవుతుందని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని పరిశీలించి ప్రజలు అటువైపుగా రాకుండా పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించి తక్షణమే భారీ కేడ్లు ఏర్పాటు చేయించారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రామ్ నగర్ ప్రాంతంలో రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించడాన్ని పరిశీలించి వెంటనే నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామం లోనికి చేరిన పాల్వాయి పురుషోత్తం రావు ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పరిస్థితిని పరిశీలించి ప్రమాద స్థాయిలో ఉన్న ఇండ్ల ప్రజలను పునరావాసంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా బ్లీచింగ్, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భీమిని మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామంలోని ఎర్రవాగు లోనికి బ్యాక్ వాటర్ స్థితిని పరిశీలించి, 3 ఇండ్ల ప్రజలను ప్రభుత్వ పాఠశాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టారు. రాజారాం గ్రామంలో భీమిని -బిట్టూర్ పల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారి, కల్వర్టు లను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమిని మండలంలోని ఖర్జీభీం పూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్డు, వంతెనను పరిశీలించి వెంటనే పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్ష పరిస్థితులలో అధికార యంత్రాంగం అహర్నిశలు ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటుందని, అవసరమైన ప్రాంతాలలో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణుల సంక్షేమ దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వరద నీరు, అవాంఛనీయ ఘటనలు జరిగినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని, ప్రజల రక్షణ కోసం తక్షణ సహాయ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13
రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో కార్మెల్ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఫాదర్ ఫిలిప్ లతో కలిసి హాజరై కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించడం ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, మనిషి దైనందిన జీవితంలో చదువు ఎంతో ఆవశ్యకమని తెలిపారు. బాల్యం నుండి నేర్చుకున్న సంస్కారం, చదువుతో భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదవాలని, విద్యతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, జిల్లాలో విద్యారంగంపై అధికారులు వహించిన శ్రద్ధ అభినందనీయమని అన్నారు. గత సంవత్సరం నీరు, మురికి నీటి వ్యవస్థ, రహదారులపై ప్రభుత్వం శ్రద్ధ వహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ఈ సంవత్సరం విద్యారంగంపై దృష్టి సారించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందమర్రి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.





ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పరిశ్రమల నిర్వహణకు మానవ శక్తి అవసరమని, ఇందుకు గాను ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థ లను అభివృద్ధి చేస్తూ జిల్లాలో 4 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తుందని తెలిపారు. టాటా సంస్థ సమన్వయంతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ఇతర అధునాతన సాంకేతికత కలిగిన కోర్సులను శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ ప్రాంతంలో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు

- రైల్లకు అధికారుల హెచ్చరికలు




**గుంటూరు,ఆగస్ట్13( వెలుతురు):**
రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు రైలు పట్టాల పైకి వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు పిడుగురాళ్ల-బెల్లంకొండ మధ్య వంతెన నంబర్-59 వద్ద చేరిన నీరు ప్రమాద హెచ్చరిక మార్క్‌కు చేరుకుంది. గుంటూరు- తెనాలి మధ్య వంతెన నంబర్-14 వద్ద, వెజెండ్ల-మణిపురం మధ్య వంతెన నంబర్-14 వద్ద కూడా అదే పరిస్థితి నెలకొంది. దీంతో రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని 30 కి.మీ. వేగంతో మాత్రమే వెళ్లాలని రైల్వేశాఖ తన సిబ్బందికి అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సిబ్బంది కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని, నీరు తగ్గిన తర్వాత మళ్లీ సాధారణ వేగం ప్రారంభమవుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

## భారీ వర్షాలకు నీటమునిగిన పంటపొలాలు

- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

**గుంటూరు, ఆగస్ట్13( వెలుతురు):**
జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో పంట పొలాలు నీట మునిగిపోయాయి. దాంతో పంటలు నీటిలో తేలియాడుతున్నాయి. కొండవీటి వాగు ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో లామ్, తాడికొండ, నీరుకొండ, కంతేరు చప్టాల వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పంట నష్టంతో పాటు- ఇతర విభాగాల్లో జరిగిన నష్టం గురించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గుంటూరు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు సగటు-న 14.5 సెంటీ- మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చేబ్రోలు మండలంలో 23.4 సె.మీ., దుగ్గిరాల 22.5 సె.మీ., తాడికొండ 22.5 సె.మీ., మంగళగిరి 19.4 సె.మీ., పెదకాకాని 18.6 సె.మీ., తుళ్లూరు 18 సె.మీ., తెనాలి 17 సె.మీ., పొన్నూరు 14.4 సె.మీ., గుంటూరు తూర్పు 14 సె.మీ., మేడికొండూరు 14 సె.మీ., కొల్లిపర 13.8 సె.మీ., గుంటూరు పశ్చిమ 13.2 సె.మీ., ఫిరంగిపురం 11.1 సె.మీ., తాడేపల్లి 10.6 సె.మీ., వట్టిచెరుకూరు 8.9 సె.మీ., ప్రత్తిపాడు 6.5 సె.మీ., పెదనందిపాడు 6.2 సె.మీ., కాకుమాను 6 సెంటీ- మీటర్లు వర్షపాతం నమోదైంది.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

**- అల్లకల్లోలంగా సముద్ర తీరం**

**- అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు హెచ్చరిక**

**మచిలీపట్టణం, ఆగస్ట్13( వెలుతురు):**
కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కోడూరు మండలం, పాలకాయతిప్ప వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఏడు నుంచి ఎనిమిది మీటర్ల ఉవ్వెత్తున అలలు ఎగసిపడుతున్నాయి. సముద్రం వద్దకు వెళ్లిన పర్యాటకులను స్థానిక పోలీసులు వెనక్కి పంపుతున్నారు.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వారికి సంబంధించిన వేట బోట్లు-, వలలు సురక్షిత ప్రాంతాల్లో భద్ర పర్చుకోవాలని మత్స్యశాఖ అధికారులు సూచించారు. సముగద్ర అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని కోడూరు మండల ఇన్‌ఛార్జి తాహసీల్దార్ సౌజన్య కిరణ్మయి హెచ్చరికలు జారీ చేశారు. ?మరోవైపు బంగాళాఖాతంలో మంగళవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం నంద్యాల, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వానలు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని వివరించింది.

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**



**నాగార్జునసాగర్, ఆగస్ట్13( వెలుతురు):**
నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు-ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉద్ధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## వరుడిని భుజాలపై వాగు దటించిన బంధువులు

**కరీంనగర్, ఆగస్ట్13( వెలుతురు):**
వరద ఉద్ధృతి కారణంగా పెళ్లికొడుకును భుజాలపై మోసుకెళ్లి వాగు దాటించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరంలో జరిగింది. పెళ్లికి వెళ్లాల్సిన వరుడు ఇవతలే చిక్కు పడడంతో ఈ రకంగా వాగు దాటించారు. ఊర చెరువు మత్తడి ప్రవాహం ఎక్కువై రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో బంధువులు వరుడిని మోసుకెళ్లి అవతలి ఒడ్డుకు చేర్చారు. లో లెవల్ కల్వర్టు సమస్యతో ఏటా వర్షాకాలంలో ప్రజలు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

**- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**

**- జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం**




**అమరావతి, ఆగస్ట్13( వెలుతురు):**
ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటు-వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు. ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేయాలన్నారు. లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత సూచించారు. మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు ఆమె కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మి, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం



**హైదారాబాద్, ఆగస్ట్13( వెలుతురు):**
టీ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల టైంలో అంతా కలిసి పనిచేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. దీంతో ఇక ఇప్పుడు పదవుల లొల్లి మొదలైంది. ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ లొల్లికి మరింత ఆజ్యం పోసింది. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి తలనొప్పిగా మారారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతోపాటు, రాష్ట్ర నాయకత్వం తనను అవమానిస్తోందని ఆయన ఆరోపిస్తూ, పలు సందర్భాల్లో పరోక్షంగా, ప్రత్యక్షంగా తన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తోంది.రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో పార్టీ అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పదేపదే ప్రస్తావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడంతోపాటు, మునుగోడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కీలక పాత్ర పోషించినా, హామీ నెరవేరలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలను స్వాగతిస్తూ, రాష్ట్ర నాయకత్వం తనకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి వంటి నాయకులపై పరోక్షంగా చేస్తున్నారు. మరోవైపు ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వడంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి తాజాగా తన వాదనలో ఖమ్మం, నల్గొండ జిల్లాల మధ్య పోలికను తెరపైకి తెచ్చారు. ఖమ్మం జిల్లాలో 9 మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు మంత్రులు ఉండగా, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు కూడా ముగ్గురు మంత్రులు ఉండటంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యాఖ్యలను కేవలం వ్యక్తిగత అసంతృప్తిగా పరిమితం చేయకుండా, మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి అన్యాయం జరుగుతోందనే కోణంలో మలిచారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల మునుగోడు అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు ఆగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే, అది నాకు అన్యాయం జరిగినట్టే" అని ఆయన పేర్కొనడం ద్వారా, తన రాజకీయ లక్ష్యం పదవి కంటే ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డిపై ఆయన చేసిన విమర్శలు, సోషల్ మీడియా వేదికలపై ఆయన పరోక్ష దాడులు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. జానారెడ్డిని "ధృతరాష్ట్రుడు"గా పోల్చడం, రేవంత్ రెడ్డి దీర్ఘకాల సీఎం పదవి వ్యాఖ్యలపై కౌంటర్ ఇవ్వడం వంటివి ఆయన ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. అయితే, ఈ విమర్శలు పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచడంతోపాటు, రాజగోపాల్ రెడ్డి రాజకీయ భవిష్యత్తును కూడా ప్రశ్నార్థకంగా మార్చాయి. పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

### హామీ ఇచ్చినప్పుడు తెలియదా

మంత్రి పదవి ఇస్తామన్న హామీపై మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సం చలన వ్యాఖ్యలు చేశారు. 'నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ము లం ఉన్నామని.. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మ ల్లయ్య అన్న చందంగా ఉంది.9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జి ల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్లగొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా, ఇద్దరం అన్న దమ్ములం సమర్థులమే, ఇద్దరం గట్టివాళ్లమే, ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న" అని వ్యాఖ్యానించారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ సత్యంతో కలిసి ప్రారంభించా రు.మంత్రి పదవి ఇస్తామన్న హామీ ఆలస్యమైంది, సమీకరణాలు కుదరటం లేదని అంటున్నారు, ఎందుకు కుదరటం లేదని ప్రశ్నించారు. పదవి రాకుండా ఎవరడ్డుకుంటున్నారని నిలదీశారు. మంత్రి పదవిపై మాటిచ్చారు, పదవి ఇచ్చిన ప్పుడు ఇవ్వండిగానీ వెనకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మాత్రం ఆపొద్దని కోరారు. తనకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడుకు అన్యాయం జరగవద్దన్నారు. మునుగోడు వెనుకబడి ఉందని చెప్పారు. ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమేకానీ తన కోసం కాదన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**నిజామాబాద్, ఆగస్ట్13( వెలుతురు):**
ల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెం డు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిం ది. పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు.ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు వి జృంభిస్తున్నాయి. పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలో ప్రత్యేకాధి కారుల పాలనలో పారిశు ధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది.పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో, పలుచోట్ల వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో, పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా జిల్లాకు రూ.12 కోట్ల నుంచి రూ.16 కోట్లు ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదు. దాంతో రాష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకు న్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీల కు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా



మారింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ. లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు జీఓ తీసుకురావడంతో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పంచాయతీ సెక్రటరీలు కూడా తమ అర్హతను బట్టి ఎక్కడి వెళ్లాలో వెతుక్కునే పనిలో, పడి బదిలీ అయ్యారు. మరోపక్క బదిలీ అయినా సెక్రటరీలు తాము ఖర్చులు చేసిన బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు సెక్రటరీలు మదనపడుతున్నారురోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని,ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రభుత్వ పాలనలో బాగుపడాలి. అంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక అధికారుల పాలన నుండి స్థానిక సర్పంచ్ల పాలనలోకి చేరితే అధికారులకు ప్రజలకు సమన్వయంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోవడంతో కొన్ని సందర్భాలలో తమ చేతి నుండి డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చెత్త ట్రాక్టర్లు గాని త్రాగునీటి సమస్యకు గ్రామాలు గ్రామాలలో మోటార్ల రిపేర్ లు, పైప్ లైన్ మరమ్మత్తులు, వీధి దీపాలకు, పలు సమస్యలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే చేతి నుంచి డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన తర్వాత తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

### రాజసాబ్ విడుదలపై ప్రభావం

టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగింస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.




## నేడు థియేటర్లలోకి కూలీ రాక

### తలైవా వల్లనే దీనికి క్రేజ్ వచ్చిందన్న లోకేశ్



ఎప్పుడూ తన సినిమా సంగతులను పంచుకునే లోకేశ్ కనగరాజ్ వాటి విడుదలకు ముందు కచ్చితంగా పోస్ట్ పెడుతుంటారు. దీంతో 'కూలీ' విడుదలకు ముందు ఆయన పెట్టే పోస్ట్‌పై కొన్ని రోజులుగా అందరిలో ఆసక్తి నెలకొంది. ఆయన దర్శకత్వంలో రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కూలీ'. నాగార్జున, ఆమీర్‌ఖాన్, సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆయన ఈ సినిమాను ఉద్దేశిస్తూ రజనీకాంత్‌కు థాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టారు. ఆయన వల్లే ఈ సినిమాపై ప్రేక్షకులు ఇంత ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. నా సినీ ప్రయాణంలో 'కూలీ'కి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి, దీనిపై ఇంత మంది ప్రేమ చూపించడానికి కారణం తలైవానే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటా. 'కూలీ' చిత్రీకరణలో ఎన్నో మధురక్షణాలు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ నా మనసులో దాచుకుంటాను' అని తెలిపారు. రజనీకాంత్ ఇండస్ట్రీక్రి వచ్చి మరో రెండు రోజుల్లో 50ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మందిలో స్ఫూర్తినింపుతున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. అపూర్వ రాగంగల్'తో రజనీకాంత్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. 1975 ఆగస్టు 15న ఈ సినిమా విడుదలైంది. మరో రెండు రోజుల్లో దీనికి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తలైవాకు కంగ్రాట్స్ చెబుతూ సినీ ప్రముఖులు పోస్టులు పెడుతున్నారు. నటుడిగా నేను మొదటి సినిమా మీతోనే చేశా. నా గురువులలో మీరూ ఒకరు. ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నందుకు ధన్యవాదాలు. మీరు మరిన్ని సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాను అని హృతిక్ రోషన్ అన్నారు. ఒక మనిషి.. ఒక కిరీటం.. 50 సంవత్సరాలు. ఈ గోల్డెన్ జూబ్లీని 'కూలీ'తో సెలబ్రేట్ చేసుకుందాం సంగీత దర్శకుడు అనిరుధ్ అన్నారు.







## కూలీ, వార్-2 లకు పోటీగా ధూమకేతు

### బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ




ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ- పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ- పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు- అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు- మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్.

ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్త్ -టైమ్ జోడీ కదుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.

## కూలీని ముందే చూసే అదృష్టం కలిగింది

### అన్ని విభాగాల్లో కూలీ నంబర్ వన్ అని ఉదయనిధి కితాబు



రజనీకాంత్ 'కూలీ' కోసం తలైవా అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. గురువారం నుంచి ఈ చిత్రం థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్-టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు- ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు- నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

## జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

## నానితో శేఖర్ కమ్ముల మూవీ

### టాలీవుడ్‌లో తాజా చర్చ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని – సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం. సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటించగా, 2026 లేదా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే నాని – శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఏపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



**అమరావతి,ఆగస్ట్13( వెలుతురు):**

ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

**- తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన**




**న్యూఢిల్లీ, ఆగస్ట్13( వెలుతురు):**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## గణేశ్ మండపాలన్నీ జియో ట్యాగ్





**హైదారాబాద్, ఆగస్ట్13( వెలుతురు):**

గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు- చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు- నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు- చేయాలని సూచించారు.

## 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్ట్13( వెలుతురు):**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై




తాజాగా యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ తాజాగా వెల్లడించింది. అయితే పదో తరగతి పరీక్షల్లో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని, 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులకు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిజానికి, పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. దీంతో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాదికి అసలు ఇంటర్నల్ మార్కులు ఉంటాయా? లేదా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు క్లారిటీ లభించింది. ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

## అగ్రదేశాల్లో భారత్ భయం

**న్యూఢిల్లీ, ఆగస్ట్13( వెలుతురు):**

భారత్.. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న




దేశాల్లో ఒకటి. జీడీపీ పరంగా ఇండియా ప్రస్తుతం ఐదో స్థానానికి చేరింది. పదేళ్లలో ఐదు స్థానాలు ఎగబాకింది. ఇటీవలే జపాన్‌ను కూడా వెనక్కు నెట్టి నాలుగో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. 4.19 ట్రిలియన్ డాలర్ల నామినల్ జీడీపీతో ఈ స్థానం సంపాదించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం, 2028 నాటికి భారతదేశం జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ఈ ఎదుగుదలే ప్రపంచ దేశాలకు కటగింపుగా మారింది. భారత్ ఎదుగుదలను ఓర్వలేకపోతున్నాయి. అమెరికాకు అయితే మన ఎదుగుదల అస్సలు మింగుడు పడడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే అమెరికాలో భారత్‌అంటే వణుకు మొదలైంది.ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో యునైటెడ్ స్టేట్స్ 30.51 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మొదటి స్థానంలో ఉంది, ఆ తర్వాత చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచింది. జర్మనీ (4.74 ట్రిలియన్ డాలర్లు), భారతదేశం (4.19 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.19 ట్రిలియన్ డాలర్లు) తదుపరి స్థానాల్లో ఉన్నాయి. యూకే 3.84 ట్రిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 3.21 ట్రిలియన్ డాలర్లు, ఇటలీ 2.42 ట్రిలియన్ డాలర్లు, కెనడా 2.23 ట్రిలియన్ డాలర్లు, బ్రెజిల్ 2.13 ట్రిలియన్ డాలర్లతో తర్వాతి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్‌లు దేశాల ఆర్థిక బలాన్ని, వృద్ధి సామర్థ్యాన్ని సూచిస్తాయి.2025లో భారతదేశం 4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా జపాన్‌తో సమానంగా నాల్గవ స్థానంలో నిలిచింది.

వ్యవసాయం, టెక్నాలజీ సేవలు, చేనేత పరిశ్రమ, వ్యాపార ఔట్‌సోర్సింగ్ వంటి రంగాలు భారతదేశ ఆర్థిక ప్రగతికి దోహదపడ్డాయి. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, 2024%-25, 2025-%26లో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు 6.2%గా ఉంటుంది, ఇది ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైంది.ఇదిలా ఉంటే.. భారతదేశం నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, తలసరి ఆదాయం 2,880 డాలర్లు (సుమారు రూ. 2.4 లక్షలు)గా ఉంది, ఇది జపాన్ (33,960 డాలర్లు)తో పోలిస్తే గణనీయంగా తక్కువ. అయితే, గత దశాబ్దంలో తలసరి ఆదాయం 188% పెరిగింది, 2015లో రూ. 86,647 నుంచి 2025లో రూ. 2.4 లక్షలకు చేరుకుంది. జనాభా వృద్ధి, ఉపాధి డిమాండ్, ఆర్థిక సంస్కరణలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి.గత 10 సంవత్సరాలలో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులను చవిచూసింది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో -6.6% వృద్ధి రేటు నమోదైనప్పటికీ, 2021లో 8.68%కి గణనీయంగా పుంజుకుంది. 2023, 2024లో 8.2% వృద్ధి రేటుతో భారతదేశం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచింది.

- 2013: 6.39%
- 2014: 7.41%
- 2015: 8.00%
- 2016: 8.26%
- 2017: 6.80%
- 2018: 6.45%
- 2019: 3.74%
- 2020: -6.60%
- 2021: 8.68%
- 2022: 7.00%
- 2023: 8.20%
- 2024: 8.20%

వృద్ధి రేటు నమోదైంది.

భారతదేశం 2027 నాటికి ౫5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2028 నాటికి జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ప్రభుత్వ సంస్కరణలు, శ్రామిక, వ్యాపార సౌలభ్యం, పెరుగుతున్న వినియోగం, పెట్టుబడులు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.భారత దేశ అభివృద్ధి వేగం.. ఇప్పుడు ప్రపంచంలోని సంపన్న దేశాలకు మింగుడు పడడం లేదు. అందుకే మనను తొక్కేయాలని చూస్తున్నాయ. రష్యా ఒక్కటే మనకు మద్దతుగా నిలుస్తోంది. ఇక అమెరికాకు నంబర్ స్థానానికి ముప్పు వస్తుందనే భయం నెలకొంది. అందుకే డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు భారత్‌ను చూసి జంకుతున్నారు. ఈ క్రమంలోనే మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా టారిఫ్‌లు విధిస్తున్నారు.

## అమెరికాకు ప్రధాని..?

**న్యూఢిల్లీ, ఆగస్ట్13( వెలుతురు):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇండియాపై టారీఫ్‌లతో విరుచుకపడ్డారు. ఏకంగా 50శాతం పన్నులు విధించారు. రష్యాతో చమురు కొనుగోలు చేయడమే దీనికి కారణంగా చెప్పారు. అటు భారత్ సైతం ట్రంప్ తీరుపై ఫైర్ అయ్యింది. ఈ క్రమంలోనే అమెరికాకు ఝలక్ ఇస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అమెరికాతో ఆయుధాల కొనుగోల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేసింది. అంతేకాకుండా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ యూఎస్ టూర్‌ను రద్దు చేసుకున్నారు.




మరోవైపు ప్రధాని మోడీ ఈ నెలాఖరున జపాన్, చైనాలో పర్యటించనున్నారు. అంతేకాకుండా రష్యా ప్రెసిడెంట్ పుతిన్‌ను ఇండియా పర్యటనకు రావాలని ఆహ్వానించారు. ఇవి అమెరికాకు ఒక షాక్‌గా చెప్పొచ్చు. అయితే ప్రధాని మోడీ వచ్చే నెలలో అమెరికాలో పర్యటించే అవకాశం ఉంది. ట్రంప్ టారీఫ్ తర్వాత మోదీ యూఎస్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.వచ్చే నెలలో జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సదస్సు కోసం అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ వెళ్లే అవకాశం ఉంది. ఈ పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో ఇరు దేశాల మధ్య క్షీణిస్తున్న సంబంధాలను మెరుగుపరచడానికి ఈ సమావేశం కీలకం కానుంది. సెప్టెంబర్ 23 నుంచి న్యూయార్క్‌లో జరిగే ఈ సదస్సులో ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సహ పలువురు ప్రపంచ నాయకులతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో అంతర్జాతీయ సమస్యలపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.ట్రంప్ మోదీని చాలాసార్లు స్నేహితుడు అని అన్నారు. అయితే భారత్‌పై సుంకాల విషయంలో కఠినంగా వ్యవహరించడంతో ఈ స్నేహ సంబంధం దెబ్బతింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ వైట్‌హౌస్‌ను సందర్శించిన తర్వాత, ఈ సమావేశం జరిగితే ఏడు నెలల్లో ఇద్దరు నాయకుల మధ్య ఇది రెండవ సమావేశం అవుతుంది. ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమలకు సంబంధించి అమెరికా దిగుమతులను అనుమతించే విషయంలో భారత్ సుముఖంగా లేదు. దీంతో ఆగ్రహించిన ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకం విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తున్నందున అదనంగా మరో 25శాతం సుంకం విధించారు, దీంతో మొత్తం సుంకం 50శాతానికి చేరుకుంది. ఆగస్టు 7న 25శాతం టారీఫ్ అమల్లోకి రాగా.. మిగిలిన సగం ఆగస్టు 27న అమలులోకి రానున్నాయి. ఈ గడువులోగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఇరు దేశాలు తీవ్రంగా చర్చలు జరుపుతున్నాయి.ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం నేపథ్యంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం మానుకోవాలని అమెరికా భారతదేశంపై ఒత్తిడి తెస్తోంది. ఇది రష్యాకు ఆర్థికంగా సహాయపడుతుందని వైట్‌హౌస్ చెబుతోంది. అయితే, అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. అమెరికన్ కంపెనీలు కూడా రష్యా నుంచి యురేనియం, రసాయనాలు, ఎరువులను కొనుగోలు చేస్తున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ సమస్యను చర్చించడానికి ఆగస్టు 15న ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగే సమావేశాన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది.

## భారీగా తగ్గిన ద్రవ్యోల్బణం

**ముంబై, ఆగస్ట్13( వెలుతురు):**

సామాన్యులకు పెద్ద ఉపశమనం లభించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఆహార ధరలు తగ్గడం వల్ల భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం జూలైలో 1.55 శాతానికి తగ్గింది. ఇది ఎనిమిది సంవత్సరాలలో కనిష్ట స్థాయి. గత ఆరు సంవత్సరాలలో ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టాలరెన్స్ బ్యాండ్ అయిన 2 శాతం నుండి 6 శాతం కంటే తక్కువగా ఉండటం ఇదే మొదటిసారి. జూన్ 2017 తర్వాత ఇది సంవత్సరానికి అత్యల్ప ద్రవ్యోల్బణ రేటు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం కూడా ఏప్రిల్‌లో 3.16 శాతం, జూలై 2024లో 3.54 శాతం నుండి తగ్గింది. 50 మంది ఆర్థికవేత్తలతో కూడిన రాయిటర్స్ సర్వే జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం 1.76 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది.రిటైల్ ద్రవ్యోల్బణంలో దాదాపు సగానికి సమానమైన ఆహార ద్రవ్యోల్బణం -1.76 శాతంగా ఉంది. గత నెలలో ఇది 1.06 శాతం తగ్గుదలతో పోలిస్తే, ఇది గణనీయంగా తగ్గింది. వర్షాకాలం అసమానంగా ఉన్నప్పటికీ, వసంతకాలంలో మంచి పంటలు భారతదేశానికి ఆహార ధరలను అదుపులో ఉంచడానికి సహాయపడ్డాయి. ఇది ఒక దశాబ్దానికి పైగా దేశంలో అతి ఎక్కువ కాలం ద్రవ్యోల్బణం




తగ్గడానికి దారితీసింది.ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (MPC) రేట్లను 5.50 శాతం వద్దనే ఉంచి, ద్రవ్యోల్బణ అంచనాను మరింత అనుకూలంగా పేర్కొన్న దాదాపు వారం తర్వాత ఈ గణాంకాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి నుండి వరుసగా మూడు రేటు కోతల తర్వాత ఈ విరామం వచ్చింది. ఈ కాలంలో, ఆర్‌బిఐ రెపో రేట్లను 1 శాతం తగ్గించింది. కమిటీ ఇప్పటివరకు తన వైఖరిని తటస్థంగా ఉంచుకుంది. ఇంధనం, విద్యుత్ ధరలు జూన్‌లో 2.55 శాతం నుండి జూలైలో 2.67 శాతానికి పెరిగాయి. ఇటీవల, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. ఇందులో 25 శాతం సుంకం అమలు చేశారు. ఆగస్టు చివరి వారంలో 25 శాతం సుంకం విధించారు. అటువంటి పరిస్థితిలో, వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయకూడదనే ఆర్‌బిఐ నిర్ణయం ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది.ఆహార పదార్థాలు, ముఖ్యంగా కూరగాయల ధరలు అస్థిరంగా ఉండటంతో, 2026 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని కేంద్ర బ్యాంకు ఎంపీసీ గత వారం తెలిపింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు తగ్గాయని, అయితే రాబోయే సుంకాల వల్ల ప్రభావితమైన ప్రపంచ వాణిజ్యం ఒత్తిడిలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది.2026 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఆర్‌బిఐ కోర్ ద్రవ్యోల్బణం 3.1 శాతంగా ఉంటుందని అంచనా వేసింది, ఇది జూన్‌లో చేసిన 3.70 శాతం అంచనా కంటే తక్కువ. అయితే, వినియోగదారుల ధరల సూచిక 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతాన్ని మించిపోతుంది. త్రైమాసిక వారీ అంచనాల గురించి మాట్లాడితే, ద్రవ్యోల్బణం రెండవ త్రైమాసికంలో 2.1 శాతం, మూడవ త్రైమాసికంలో 3.1 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయడం జరిగింది. ఎంపిసి కూడా కోర్ ద్రవ్యోల్బణం 4 శాతం వద్ద స్థిరంగా ఉందని భారత రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

## వీధి కుక్కల్ని తరలించడం సాధ్యమా

**న్యూఢిల్లీ, ఆగస్ట్13( వెలుతురు):**

దేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ. ఢిల్లీ %చీజ=% పరిధిలో వీధికుక్కలను 8 వారాల్లో షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పలువురు సెలబ్రిటీలు ఈ వ్యవహారంపై స్పందిస్తున్నారు. రాహుల్, ప్రియాంకతో పాటు మేనకాగాంధీ ఈ వ్యవహారంపై స్పందించారు. వీధి కుక్కలను షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దశాబ్దాల మానవీయ విలువల నుంచి ఇది వెనకడుగని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. ఈ నోరులేని జీవాలను తుడిచిపెట్టేయాల్సి రావడం సమస్యకు పరిష్కారం కాదని రాహుల్ అన్నారు.వాస్తవానికి కుక్కకాటు ఒక జాతీయ సమస్యగా మారింది. దీంతో ఢిల్లీకి సంబంధించి కీలక ఆదేశాలిచ్చింది అత్యున్నత న్యాయస్థానం. రేబిస్ వ్యాధితో మరణాల సంఖ్య పెరగడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని హుకుం జారీ చేసింది. కుక్కల తరలింపును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే, ఎవరిపైనైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.సుప్రీంకోర్టు జంతుప్రేమికులకు చురకలంటించింది. ఆదేశాలకు వ్యతిరేకంగా మాట్లాడేవాళ్ల పిటిషన్లను విచారించబోమని కోర్టు స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించక తప్పదన్నది ఆదేశాల సారాంశం. వీధికుక్కల తరలింపు ప్రదేశాన్ని కూడా గుర్తించామన్న సొలిసిటర్ జనరల్, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చుకోవడంతో షెల్టర్ పనులు ఆగిపోయాయి అన్నారు. రేబిస్‌తో పోయిన ప్రాణాల్ని తిరిగి తీసుకొస్తారా? అని జంతు ప్రేమికుల్ని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా నో చెప్పింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరునెలల్లోనే ఢిల్లీలో 35 వేల మంది కుక్కకాటుతో ఆస్పత్రిపాలయ్యారు. అందుకే, సుప్రీంకోర్టు సీరియస్ యాక్షన్‌కు ఆదేశిస్తూ తీర్పునిచ్చింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com